# ఇల్లాలి ముచ్చట



## ఎస్. మల్లికార్జున

"మీరు కూడా ఒక ప్యాంటు కుట్టించుకోకూడదూ! ఆ రాజారావు వయస్సు మీకన్నా ఐదేళ్ళ పెద్ద అయితేనేం, చక్కగా పాంట్లు వేసుకొంటాడు" సాధింపుగా భర్తతో అంది అనసూయ

"ఏమిటంటున్నావే!" ఆశ్చర్యపోయాడు సుబ్బయ్య

"మిమ్మల్నీ ఒక పాంటు కుట్టించుకో మంటున్నాను"

"బావుంది నీముచ్చట! ఈ వయసులో నాకు పాంట్లేమిటే?"

"మీరొకప్పుడు వేసుకున్నారు గనకనా! పెళ్ళికీ పంచెలే! షష్ఠిపూర్తికి పంచలే!"

"అయితే ఇప్పుడేం అంటావు? పంచెల్లో నేను బాగోలేనా?"

"అని నేనన్నానా? ఒకసారి పాంట్ వేసుకోండి చూద్దామని ఉంది, అంటున్నాను"

"సరెలే నలుగురు నవ్విపోవడానికి"

"వాళ్ళపళ్ళే ఎయటపడతాయి పండగకి మీరు పాంట్ కుట్టించుకు తీరాలి"

"చూద్దాంలే!"

అనసూయ వంటింట్లోకి వెళ్ళిపోయింది సుబ్బయ్య అలోచనలో పడ్డాడు నిజమే! తనొక పాంట్ కుట్టించుకోవాలి ఆ ముచ్చట తన కెన్నాళ్ళగానో ఉంది తను పుట్టింది, పెరిగింది, పెరుగుతున్నది పల్లెటూరిలో, తన కాయం పేంట్ మొహం ఎరగదు ఎప్పుడూ పంచలే! అను పాంట్ వేసుకుంటే నడవ గలడా? కూర్చోగలడా? లేవగలడా? అన్ని సందేహాలే! అయినా పాంట్ ఒంటిని పట్టి నట్టుంటే అదో అందం ఆ అందము పంచెలకి ఎక్కడ నుంచి వస్తుంది పండగకి ఒకటి కొనుక్కుంటే సరి!

*　*　*

అనుకున్నట్టుగానే సుబ్బయ్య పట్నం వెళ్ళి అందరి బట్టలతో పాటు తనూ ఒక నల్ల రంగు పాంట్ కుట్టించుకొని తెచ్చుకున్నాడు తేగానే ఎవరికీ చూపించలేదు గది తలుపు మూసుకొని తొడుక్కు చూసుకున్నాడు అంతా బాగానేవుంది! అయితే ఆ టైలర్ ఎలా కొలిచాడో గాని పాంట్ మరీ నాలుగంగుళాలు పొడగయిపోయింది కొన్నించీలు తగ్గిస్తేనే కాని బాగుండదు మర్నాడే పండుగ మళ్ళీ పట్నం వెళ్ళిరాడానికి కుదరదు

సుబ్బయ్య పాంట్ విప్పేసి, మామూలు పంచే చుట్టబెట్టేసుకుని, పాంట్ చేతిలో పెట్టుకొని వంటింటివైపు వచ్చాడు

అనసూయ పొయ్యితో కుస్తీ పడుతోంది మండని పొయ్యిని మండింప, చేసే ప్రయత్నంలో ఆమెకళ్ళ ఎర్రబారాయి గొట్టంతో "ఉఫ్" "ఉఫ్" మని ఊదుతూ పండగ కోసము పిండి వంటలు చేస్తోంది

"పాంట్ తెచ్చుకున్నానే కొంచెము పొడుగ

యింటి రెండంచీలు తగ్గించి కుట్టు" అంటూ గుమ్మంలోనే నిలబడ్డాడు సుబ్బయ్య

"బావుంది సంబడం ఒక పక్క నేను ఈ పొయ్యితో చస్తున్నాను" విసురుగా వచ్చింది జవాబు

"బాబ్బాబు! నీకు పుణ్యం ఉంటుందే! నువ్వేకదే పాంట్ కుట్టించుకోమని పోరింది ఇప్పుడిలా అంటే ఎలాగే? ఇంత పొడుగ్గా ఉంటే ఎలా తొడుక్కునేది"

"దానికి ఒక వేళాపాళా లేదేమిటి? నా పెట్టెమీద పెట్టండి తీరికయితే కుడతాను"

సుబ్బయ్య పాంటుని తీసికెళ్లి అనసూయ పెట్టెమీద పెట్టి, పొలానికి బయలుదేర బోతుండగా ఒక అనుమానం వచ్చింది అసలు అనసూయకి ఇవాళ తీరికంటూ అవుతుందా అని, ఒకవేళ కుట్టకపోతే తను మర్నాడు

## ఇల్లాలి ముచ్చట

కొత్తబట్టలు ఎలా వేసుకొంటాడు? అతనికో మెరుపులాంటి ఆలోచన వచ్చింది

ముందుగదిలో ఏదో నవల చదువుకొంటూన్న కూతురితో "అమ్మ పెట్టె మీద నా పాంట్ ఉందమ్మా! దాన్నికాస్త రెండంచీలు మడిచి కుట్టిపెట్టు" అన్నాడు

కూతురు మొహం చిట్లించింది "ఈ వయసులో నీకు పాంట్లు ఏమిటి నాన్నా! సరేలే, నన్ను డిస్టర్బ్ చేయకు ఈ నవల అయిపోవటం అవగానే కుడతాను" అంటూ మళ్లీ పుస్తక పఠనంలో మునిగిపోయింది

సుబ్బయ్యకి అనుమానమే! నవల చదివింది రెండు పేజీలు, ఇంకా చదువవలసినది రెండువందల పేజీలు చివరికాయన పెరట్లో బట్టలుతుకుతూన్న కోడల్నే ఆశ్రయించారు "చూడమ్మ! మీ అత్తగారి పెట్టెమీద నా పాంట్ ఒకటుంది దాన్ని రెండంచీలు తగ్గించి కుట్టిపెట్టు"

కోడలు చిన్నగా నవ్వింది "అలాగే లెండి మామగారూ!" తేలికపడ్డ మనసుతో పొలాని కెళ్లి పోయాడు సుబ్బయ్య

* * *

పండగపూట కొత్తపాంట్ తొడుక్కొని నలుగుర్లో నవ్వులపాలయ్యాడు సుబ్బయ్య అతని పాంట్ అతనికి పిక్కలదాకా వచ్చింది ఆడవాళ్లు ముగ్గురూ తమకు చెప్పిన పని తూ చ తప్పకుండాచేసి మధ్యలో సుబ్బయ్యను ముంచారు నవ్వుల్లో కాదు నవ్వులమధ్య!


